


# యెహోవా రెక్కలు

**అన్నిటికంటె పై నామమైన యేసయ్య నామమునకు మహిమ కలుగును గాక !**

**మూలవాక్యము**: మత్తయి23:37 యెరూషలేమా, యెరూషలేమా, ప్రవక్తలను చంపుచును నీయొద్దకు పంపబడినవారిని రాళ్లతో కొట్టుచును ఉండు దానా, కోడి తన పిల్లలను రెక్కలక్రింది కేలాగు చేర్చు కొనునో ఆలాగే నేనును నీ పిల్లలను ఎన్నోమారులు చేర్చు కొనవలెనని యుంటిని గాని మీరు ఒల్లకపోతిరి.

Psalms(కీర్తనల గ్రంథము) 36:7 దేవా, నీ కృప యెంతో అమూల్యమైనది నరులు నీ రెక్కల నీడను ఆశ్రయించుచున్నారు.

**పరిశుద్ధ గ్రంథంలో దేవుడు తనను తాను మనుష్యులకు పరిచయం చేసుకొనేటప్పుడు మనుష్యులు ఆయనను సులభముగా అర్థం చేసుకొనేందుకు మనుష్యుల చుట్టు ఆవరించియున్న ప్రకృతినే ఆయన ఉదహరించాడు. ఏలాగనగా దేవుడు**

- తనను చెట్టుతో పోల్చి మాట్లాడారు Ex : నేను నిజమైన ద్రాక్షావల్లిని[యోహాను15:1].
- తనను గొర్రెపిల్లగా, సింహముగా కనుపరచుకున్నారు : గొర్రెపిల్ల[యోహాను 1:29],
  యూదా గోత్రపుసింహము[ప్రకటన 5:5]
- తనను ఆహారముగాను, నీళ్లగాను పోల్చారు Ex : జీవాహారము[యోహాను6:35],
  జీవజలము[యోహాను4:10]
- తనను పక్షిగా బయలుపరచుకున్నారు Ex : పావురము(పరిశుద్ధాత్మ)[మత్తయి 3:16]
  కోడి [మత్తయి23:37]
  పక్షిరాజు[ద్వితీయోపదేశకాండము32:11]

**తనను పక్షికి పోల్చి మాట్లాడుతున్నారు. పక్షి తన రెక్కలతో తన పిల్లలకు ఎలాంటి కార్యాలు చేస్తుందో దేవుడు కూడా తన రెక్కల(చేతులు)తో ఆయనను నమ్మిన పిల్లలకు ఆలాంటి కార్యాలనే చేస్తాడు. అవి ఏమిటో పరిశుద్ధాత్మ దేవుని సహాయముతో వాక్యములో మనము ధ్యానము చేద్దాం.**

1. **రెక్కలతో కప్పును, రెక్కల క్రింద ఆశ్రయము కలుగును :**

   Psalms(కీర్తనల గ్రంథము) 91:4 ఆయన తన రెక్కలతో నిన్ను కప్పును ఆయన రెక్కల క్రింద నీకు ఆశ్రయము కలుగును ఆయన సత్యము, కేడెమును డాలునై యున్నది.




2. **రెక్కల నీడక్రింద దాచును :**

   **Psalms(కీర్తనల గ్రంథము) 17:9** ఒకడు తన కనుపాపను కాపాడుకొనునట్లు నన్ను కాపాడుము నన్ను లయపరచగోరు దుష్టులను పోగొట్టి కాపాడుము నన్ను చుట్టుకొను నా ప్రాణశత్రువులచేత చిక్కకుండను నీ రెక్కల నీడక్రింద నన్ను దాచుము.

3. **రెక్కల క్రింద సురక్షితముగా ఉంచును :**

   **Ruth(రూతు) 2:12** యెహోవా నీవు చేసినదానికి ప్రతిఫలమిచ్చును; ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా రెక్కలక్రింద సురక్షితముగా నుండునట్లు నీవు వచ్చితివి; ఆయన నీకు సంపూర్ణమైన బహుమాన మిచ్చునని ఆమెకుత్తర మిచ్చెను.

4. **రెక్కల మీద మోయును :**

   **Deuteronomy(ద్వితీయోపదేశకాండము) 32:11** పక్షిరాజు తన గూడు రేపి తన పిల్లలపైని అల్లాడుచు రెక్కలు చాపుకొని వాటిని పట్టుకొని తన రెక్కల మీద వాటిని మోయునట్లు యెహోవా వానిని నడిపించెను.

5. **రెక్కలు ఆరోగ్యము కలుగజేయును :**

   **Malachi(మలాకీ) 4:2** అయితే నా నామమందు భయభక్తులుగలవారగు మీకు నీతి సూర్యుడు ఉదయించును; అతని రెక్కలు ఆరోగ్యము కలుగజేయును గనుక మీరు బయలుదేరి క్రొవ్విన దూడలు గంతులు వేయునట్లు గంతులు వేయుదురు.

6. **ఎగురుచు కాపాడును :**

   **Isaiah(యెషయా గ్రంథము) 31:5** పక్షులు ఎగురుచు తమ పిల్లలను కాపాడునట్లు సైన్యములకధిపతియగు యెహోవా యెరూషలేమును కాపాడును దాని కాపాడుచు విడిపించుచునుండును దానికి హానిచేయక తప్పించుచునుండును.

7. **రెక్కల చాటున ఉత్సాహధ్వని చేసెదను :**

   **Psalms(కీర్తనల గ్రంథము) 63:7** నీవు నాకు సహాయకుడవై యుంటివి నీ రెక్కల చాటున శరణుజొచ్చి ఉత్సాహధ్వని చేసెదను.

**పైన చెప్పబడినట్లుగా మనము ఆయన రెక్కల నీడను ఆశ్రయించినప్పుడు దేవుడు మనల్ని దాచి, కాపాడతారు.**




ఆయన రెక్కల క్రింద మనము సురక్షితముగా వుంటాము. మరియు దేవుడు మనలను తన రెక్కల మీద మోయును. మనకు ఆరోగ్యము కలుగ జేయును. మనము ఉత్సాహ ధ్వనులు చేస్తాము. అలా దేవుని యందు ఆనందించినప్పుడు మనకు నూతన బలము వచ్చును.

8. **నూతన బలము పొందెదము :**

   **Isaiah(యెషయా గ్రంథము) 40:3** యెహోవాకొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు వారు పక్షిరాజులవలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడిచిపోవుదురు.

9. **క్రొత్త యౌవ్వనము పొందెదము :**

   **Psalms(కీర్తనల గ్రంథము) 103:5** పక్షిరాజు యౌవనమువలె నీ యౌవనము క్రొత్తదగు చుండునట్లు మేలుతో నీ హృదయమును తృప్తిపరచుచున్నాడు

యేసయ్య సిలువలో చాపిన తన రెక్కల నీడను ఆశ్రయించడానికి ఈ లెంట్ కాలము మిక్కిలి అనుకూలమైన సమయము. అలా ఆ ప్రభువు రెక్కలను ఆశ్రయించి నూతన బలము పొందుకొని ఆత్మీయ అనుభవాలలో పైకి ఎగురుచు (ఎదుగుచు )ఈ ఆత్మీయ యాత్రలో ముందుకు కొనసాగుదాం.

యేసయ్య తన రెక్కల క్రింద మనలను దాచి కాపాడాలని ఆశిస్తున్నాడు. ఇంత వరకు నీవు నీ జీవితంలో యేసయ్యను గాక మనుష్యులను ఆశ్రయించి నష్టపోయావేమో. ఈ Lent కాలంలో నుండి అయినా యేసయ్య రెక్కలను(మందిరమును) ఆశ్రయించు.

కోడి పిల్లలు చిన్నవిగా ఉన్నప్పుడు అవి తల్లి రెక్కల క్రింద దాగుకొని నివసిస్తాయి. అవి పెరుగుతూ ఉండగా తల్లిని విడిచి ఆహారము కొరకు కొంచెం దూరంగా వెళతాయి. అయితే ఆ పిల్లలకు ఆపద వచ్చునని తల్లి ఎరిగినప్పుడు అది పిల్లలను తన యొద్దకు రమ్మని అరుస్తూ పిలుస్తుంది. ఆ పిలుపును గుర్తించిన పిల్లలు తల్లి రెక్కల క్రిందకు వచ్చి ఆపదను తప్పించుకుంటాయి. ఆ పిలుపును గుర్తించని, గ్రహించని పిల్లలు ఆపదలో చిక్కుకొని చనిపోతాయి. ప్రియమైన దేవుని బిడ్డా నీ కొరకు దేవుడు తన పిలుపును సేవకుని ద్వారా ఈ పత్రిక ద్వారా ఇస్తున్నాడు.




*యెరూషలేము పట్టణం ఇప్పటి వరకు 40సార్లు కూల్చబడి తిరిగి కట్టబడింది. ఇశ్రాయేలు ప్రజలు ఎప్పుడెప్పుడైతే దేవున్ని విసర్జించి, ఆయనకు వ్యతిరేకమైన పనులు చేసి, ఆయన రెక్కల చాటు నుంచి తొలిగిన ప్రతిసారి కూల్చబడ్డారు. తిరిగి ఆయన రెక్కల చాటుకి వచ్చినప్పుడు కట్టబడ్డారు. కాబట్టి ప్రియ సంఘమా నీవు కూడ యెహోవా రెక్కల చాటునే ఉండి రక్షించబడాలని మా ప్రార్థన.*

**ఈ చివరి దినాలలో అపాయకరమైన కాలములలో ఉన్న నీవు ఆపదలు తప్పించు కోవాలంటే యేసయ్య రెక్కల క్రిందికి అనగా మందిరములో నివసించుటకు రావడం ద్వారా సురక్షితంగా ఉండగలవు. ఆలాగు చేయుటకు పరిశుద్ధాత్మ దేవుడు సహాయము చేయును గాక. ఆమెన్.**